




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
అక్టోబరు 17, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## 18న బీసీ సంఘాల బంద్‌కు మద్దతు ప్రకటించిన మహేశ్ కుమార్ గౌడ్



- బీసీ రిజర్వేషన్ల అంశంపై తాము వెనక్కి తగ్గేది లేదన్న టీపీసీసీ చీఫ్
- కొండా సురేఖను పిలిచి మాట్లాడుతామన్న మహేశ్ కుమార్ గౌడ్

2లో

# మోదీ మాటిచ్చారు..!



- ఉక్రెయిన్‌పై యుద్ధం ముగించడానికి ఇదొక కీలకమైన ముందడుగు
- చైనా కూడా ఇక భారత్ దారిలో నడవాలి
- మోదీ నా మిత్రుడు, గొప్ప నాయకుడు.. ఆయనకు నేనంటే ప్రేమ
- యుద్ధం ముగిశాక రష్యాతో ఇంధన బంధం పునరుద్ధరించుకోవచ్చు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టీకరణ
- ట్రంప్ ప్రకటనను ఖండించిన భారత విదేశాంగ శాఖ

వాషింగ్టన్: రష్యా నుంచి భారత్ చౌకగా ముడిచమురు కొనుగోలు చేస్తుండడం పట్ల చాలా రోజులుగా అసహనంతో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనడం ఆపేస్తామంటూ తన మిత్రుడు, భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని స్పష్టంచేశారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని నిలిపివేసే విషయంలో ఇదొక కీలకమైన ముందడుగు అవుతుందని అన్నారు. చమురు కొనడం ఆపేస్తే రష్యాపై ఒత్తిడి పెరుగుతుందని, తద్వారా

- మిగతా 2వ పేజీలో

# 21వ శతాబ్దంలో ప్రపంచం చూపంతా మనపైనే..

- కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.13,400 కోట్ల అభివృద్ధి పనులతో రాయలసీమ అభివృద్ధి
- వేగవంతం.. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యం
- ఓకల్ ఫర్ లోకల్ పేరుతో ప్రజలు మన తయారీ రంగాన్ని ప్రోత్సహించాలి..
- ఆత్మ నిర్భర్ భారత్‌తో దేశాభివృద్ధికి పునాది
- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ అభివృద్ధిని విస్మరించడంతో దేశానికి నష్టం



కర్నూలు: '21వ శతాబ్దం భారత్‌ది.. 140 కోట్ల మంది భారతీయులది.. ఇప్పుడు ప్రపంచం అంతా భారత్‌ను ఓ తయారీ కేంద్రంగా చూస్తోంది.. భారత దేశ సామర్థ్యాన్ని మొత్తం ప్రపంచం గమనిస్తోంది.. దేశాభివృద్ధికి పునాది పడింది ఆత్మ నిర్భర్ భారత్‌తోనే.. 2047కు వికసిత్ భారత్ లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం. ఓకల్ ఫర్ లోకల్ పేరుతో ప్రజలు మన తయారీ రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రతీ రంగంలో దేశం కొత్త రికార్డులు నెలకొల్పుతోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్ పేరుతో కర్నూలు సమీపంలోని నన్నూరు వద్ద ఎన్డీఏ ప్రభుత్వం గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వాహనం 16 నెలలుగా వేగంగా కదులుతోందని, డబుల్ ఇంజన్ సర్కారు వేగంగా నడుస్తోందని చెప్పారు. ఢిల్లీ, అమరావతి రెండూ వేగవంతంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు. రోడ్లు, విద్యుత్, రైల్వే, హైవే, వాణిజ్యం, పరిశ్రమలతో పాటు పలు ప్రాజెక్టులకు సంబంధించి రూ.13,400 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తోందని, ఈ ప్రాజెక్టులతో కర్నూలు, పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. 2047కు భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లవుతుందని,

మిగతా 2లో

## డబుల్ ఇంజన్ సర్కారుతో
# డబుల్ ప్రయోజనాలు

- 21వ శతాబ్దం ఆయనదే: ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీతో సూపర్‌గా పొదుపు
- ఒక్కో కుటుంబానికి రూ.15,000 వరకూ ఆదా
- 16 నెలలుగా రాష్ట్రానికి మోదీ సాయం మరువలేం
- కేంద్రం సహకారంతోనే అమరావతిని నిలబెట్టాం
- పోలవరాన్ని గాడిన పెట్టాం.. విశాఖ ఉక్కును కాపాడాం
- బిహార్ ఎన్నికల్లో ఎన్డీయేదే గెలుపు: చంద్రబాబు





## పెద్దల వద్దకు 'కొండా' పంచాయితీ

- మీనాక్షి, భట్టి, మహేశ్‌కుమార్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ
- మంత్రివర్గంలోనే తనకు వ్యతిరేకంగా కుట్ర చేస్తున్నారని ఆరోపణ
- తనకు చెప్పకుండా ఓఎస్డీ తొలగింపు అవమానకరమని వాదన
- పార్టీ పెద్దలే సెట్ చేస్తామన్నారు: సురేఖ

2లో

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత



- పంచాయతీ ఎన్నికల్లో పోటీపై రాష్ట్ర కేబినెట్ నిర్ణయం
- వానాకాలంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఓకే
- మెట్రోరైల్ టేకోవర్‌పై సీఎస్ అధ్యక్షతన అధికారుల కమిటీ
- నల్సార్ వర్సిటీలో స్థానికులకు ప్రవేశాలు 50 శాతానికి పెంపు
- మన్ననూరు-శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్‌కు రూ.7,500కోట్లు

హైదరాబాద్: స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ట నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సీఎం, మంత్రులు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఈ నిబంధనను తొలగించాలన్న డిమాండ్లు రావడంతో అందుకనుగుణంగా కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సడలింపుతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించనున్నారు. మంత్రివర్గ వివరాలను రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియాకు వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ



## ఇకపై రాజ్యాంగ పరిధిలో పోరాటం

2లో

- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న
- సాయుధ పోరాటానికి విరమణ..శాంతియుతంగా పోరాడుతాం
- మూలవాసీ బచావో మంచ్ నేతృత్వంలో పోరాటం చేస్తాం
- మా షరతులకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన
- 120 మంది అనుచరులతో కలిసి జగదల్‌పూర్‌కు పయనం



# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసిన అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు పొంగులేటి చెప్పారు. తీర్పు ప్రతిని పరిశీలించాకే దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. ఈలో గా న్యాయ నిపుణులు నివేదిక ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఈనెల 23న మళ్లీ కేబినెట్ సమావేశం కావాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈలోగా బీసీ సంఘాలతో చర్చించి ప్రభుత్వం వచ్చే మంత్రివర్గంలో ఒక నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు. మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి చెప్పారు. రూ.36 వేల కోట్లతో మెట్రో 2ఏ, 2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించిందన్నారు. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయ నం చేసేందుకు సీఎస్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీని నియమించాలని నిర్ణయించామన్నారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, పురపాలక శాఖ కార్యదర్శి, న్యాయశాఖ కార్య దర్శి, మెట్రో రైలు ఎండీ, పట్టణ రవాణా సలహాదారుతో కమిటీ నియమించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే కేంద్రానికి సవివర నివేదిక అందించినా మొదటి దశకు అడ్డంకిగా కేంద్రం కొర్రీలు వేసిందని చెప్పారు. సీఎస్ అధ్యక్షతన కమిటీ తమ నివేదికను డిప్యూటీ సీఎం నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందన్నారు. కేబినేట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించినట్లు చెప్పారు. ఈసారి వానాకాలంలో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి కేబినెట్ నిర్ణయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చిందని, అయితే అదనంగా మరో 15 నుంచి 20 లక్షల మెట్రిక్ టన్ను లు తీసుకోవాలని హైకోర్టు నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్రం అంగీకరించినా, అంగీకరించకోయినా ప్రభుత్వం ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామన్నారు. ఎస్ఎస్‌పీతోపాటు సన్నాలకు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లిస్తామన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ సంయుక్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేయాలని నిర్ణయించామన్నారు. మన్ననూరు నుంచి శ్రీశైలం వెళ్లడానికి నల్లమల్ల అటవీ ప్రాంతంలో హైలెవల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 75 కి.మీకు రూ. 7500 కోట్ల వ్యయమవుతుందని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించడానికి మంత్రివర్గం ఆమోదించింది. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలలు ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో వీటిని ఏర్పాటు చేస్తారు. నల్సర్ యూనివర్సిటీకి ఇప్పుడున్న చోట అదనంగా ఏడు ఎకరాల కేటాయించడానికి ఆమోదం తెలిపింది. నల్సార్ ప్రవేశాల్లో ప్రస్తుతం తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని కేబినెట్ తీర్మానించింది.

# మోదీ మాటిచ్చారు..!

(మొదటి పేజీ తరువాయి)

ఉక్రెయిన్‌పై దండయాత్ర ఆగిపోతుందని ఉద్ఘాటించారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో బుధవారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోలు చేస్తుండడం తమకు ఎంతమాత్రం సంతోషం కలిగించడం లేదని తేల్చిచెప్పారు. ఇలాంటి కొనుగోళ్ల వల్ల రష్యాకు ఆర్థికంగా మేలు జరుగుతోందని, అంతిమంగా ఆ సొమ్మంతా ఉక్రెయిన్‌పై యుద్ధానికే ఖర్చవుతోందని తెలిపారు. ఎవరైనా సరే రష్యాకు ఆర్థికంగా సాయం అందించడం మానుకోవడం మంచిదని హితవు పలికారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న మతిలేని యుద్ధంలో లక్షల మంది బలైపోయారని ట్రంప్ ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే రష్యా నుంచి చమురు కొనడం నిలిపివేస్తామంటూ ఈరోజు తన మిత్రుడు మోదీ మాట ఇచ్చారని పేర్కొన్నారు. ఇక చైనా సైతం అదే దారిలో నడుస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలియజేశారు. చైనా ప్రభుత్వం రష్యా నుంచి చమురు దిగుమ తి చేసుకోవడం ఆపేస్తే మంచిదని సూచించారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, గొప్ప నాయకుడు అంటూ ట్రంప్ ప్రశంసించారు. తానంటే మోదీకి ఎంతో ప్రేమ అని వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రేమ అనే పదాన్ని మరోలా అర్థం చేసుకోవద్దని మీడియా ప్రతినిధులను కోరారు. మోదీ రాజకీయ జీవితానికి ఇబ్బందులు సృష్టించాలన్న ఉద్దేశం తనకు లేదన్నారు. మోదీతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. "భారత్‌ను చాలా ఏళ్లుగా గమనిస్తున్నా. అదొక నమ్మశక్యంకాని దేశం. ప్రతి సంవత్సరం ఒక కొత్త నాయకుడు అధికారంలోకి వస్తుంటారు. కొందరైతే కొన్ని నెలలపాటే ఉండొచ్చు కూడా. కానీ, నా స్నేహితుడు మోదీ చాలాఏళ్లుగా వరుసగా అధికారంలో కొనసాగుతున్నారు. రష్యా నుంచి చమురు కొనడం ఆపేస్తామంటూ ఆయన నాకు మాట ఇచ్చారు. నిజంగా నాకు తెలియదు గానీ అదొక బ్రేకింగ్ స్టోరీ కావొచ్చు! మోదీ వెంటనే ఆ పని చేయకపోవచ్చు. నా అంచనా ప్రకారం కొంత సమయం పట్టొచ్చు. కానీ, త్వరలోనే ఆ ప్ర క్రియ పూర్తవుతుంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ముగిసిన తర్వాత రష్యాతో వాణిజ్య సంబంధాలను భారత్ పునరుద్ధరించుకోవచ్చు" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 18న బీసీ సంఘాల బంద్‌కు మద్దతు ప్రకటించిన మహేశ్ కుమార్ గౌడ్

అక్టోబర్ 18న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ పార్టీ వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. బంద్ నేపథ్యంలో బీసీ సంఘాల నేతలతో ఆయన గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, దేశంలో కుల సర్వేలకు ఆద్యుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌కు తాము కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి బీసీ ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# అప్పుడే బీటలు వారిన సిసి రోడ్లు

**రోడ్డు నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం... అయినా పట్టించుకోని ఎల్బీనగర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు**

**రోడ్డు నిర్మాణ నాణ్యత గురించి స్థానికులు ప్రశ్నిస్తే పట్టించుకోని కాంట్రాక్టర్...**

**కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు ఆశపడే నాణ్యతకు తిలోదకాలిస్తున్న ఇంజనీరింగ్ అధికారులంటున్న స్థానికులు**



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న రోడ్ల కనీస నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం పట్ల, స్థానికులు ఇదేమిటని కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకుండా దాటవేయడం సర్వసాధారణమైంది. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు అప్పుడే బీటలు వారింది. ఈ విషయాన్ని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారుల దృష్టి, కాంట్రాక్టర్ల దృష్టికి స్థానికులు తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయింది. సీసీ రోడ్డు నిర్మాణంలో సరైన నాణ్యత పాటించకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని స్థానికులు మండిపడుతున్నారు . ప్రజల సొమ్ముతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించాల్సిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేమి వల్ల బీటలు వారినప్పటికీ, కాంట్రాక్టర్ కు ఎలా బిల్లులు చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. అప్పుడే బిల్లుల చెల్లింపుల కోసం రోడ్లను అధికారులు కొలతలు వేయడం చూస్తుంటే దొంగలు దొంగలు కలిసి ఊర్లను పంచుకున్నట్లుగా ఉందన్న సామెత గుర్తుకు వస్తుందని అగ్రికల్చర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ కాలనీ నిర్మించిన రోడ్డును ఉన్నతాధికారులు పరిశీలించి, నాణ్యత పట్టించుకోకుండా నిర్మించిన కాంట్రాక్టర్ పై పర్యవేక్షించిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇకపై రాజ్యాంగ పరిధిలో పోరాటం

భద్రాద్రి కొత్తగూడెం: ఇకపై తమ పోరాటం రాజ్యాంగానికి లోబడి కొనసాగుతుందని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ సతీశ్ తెలిపారు. తాము సాయుధ పోరాటానికి మాత్రమే విరమణ ఇచ్చామని, ఇకపై శాంతియుగ మార్గంలో పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. ఆశన్న నేతృత్వంలో దాదాపు 120 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించి జనజీవన స్రవంతిలో కలిసేందుకు గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యాన్ని వీడారు. వీరంతా ప్రభుత్వ పెద్దల సమక్షంలో శుక్రవారం లాంఛనంగా సాయుధ పోరాట బాటను వీడనున్నారు. ఈ సందర్భంగా అడవిని వీడి బయటకు వచ్చిన తర్వాత ఆశన్న ఛత్తీస్‌గఢ్ మీడియాతో మాట్లాడారు. 'శాంతి చర్చల కోసం ప్రజా సంఘాలు, మేధావులు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. దీంతో సాయుధ పోరాటానికి విరామం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. ఈ సందర్భంగా మేము పెట్టిన ప్రధాన షరతుల విషయంలో ప్రభుత్వ స్పందన సానుకూలంగా ఉంది. గతంలో మా పార్టీ, అనుబంధ సంఘాల్లో పని చేశారనే ఆరోపణలపై పోలీసులు జైళ్లలో పెట్టిన వారిని వెంటనే విడుదల చేయాలి. దీంతోపాటు మూలవాసీ బచావో మంచ్ సంస్థపై నిషేధాన్ని ఎత్తివేయాలి. ఆ సంస్థలో పనిచేస్తున్నారనే ఆరోపణలతో పెట్టిన కేసులు ఎత్తివేయాలి. ఇకపై మూలవాసీ బచావో మంచ్ వంటి సంస్థల ద్వారా చట్టబద్ధంగా మా పోరాటం కొనసాగిస్తాం. మేము కేవలం సాయుధ పోరాటానికే విరమణ ఇచ్చాం తప్పితే లొంగిపోలేదు. మా పోరాటం ఆపేది లేదు. జనజీవన స్రవంతిలో కలిసినవాళ్లు ప్రభుత్వ పోలీసు విభాగమైన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్‌జీ)లో చేరబోమని స్పష్టం చేశాం'అని ఆయన వెల్లడించారు.



# పెద్దల వద్దకు 'కొండా' పంచాయితీ



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ కేంద్రంగా చోటు చేసుకున్న పరిణా మాలు కలకలం రేపాయి. కొంతకాలంగా నెల కొన్న వివాదం గురువారం రాత్రి వరకు కొన సాగింది. పరిస్థితి మరీ దిగజారి రచ్చకెక్కకుండా పార్టీ పెద్దలు అతికష్టం మీద నియంత్రించగలి గారు. తనను లక్ష్యగా చేసుకొని పార్టీలో, మంత్రివర్గంలో కుట్రలు జరుగుతున్నాయని భావిస్తున్న మంత్రి సురేఖ గురు వారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశ మై తన వాదన వినిపించారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో కూడా చర్చించారు. తనకు మాట మాత్రంగా కూడా చెప్పకుండా తన దగ్గర పనిచేస్తున్న ఓఎస్‌డీని ప్రభుత్వం తొలగించడాన్ని అవమానకరంగా భావించినట్లు ఆమె వారికి తెలిపినట్లు సమాచారం. పార్టీలో తనపై జరుగుతున్న దాడి గురించి మీనాక్షికి వివరించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆమె మంత్రివర్గ సమావేశానికి కూడా హాజరు కాలేదు.

**పార్టీ పెద్దల నిర్ణయమే శిరోధార్యం: కొండా**

మీనాక్షి నటరాజన్‌తో సమావేశం అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. 'తాజా పరిణామాలపై పార్టీ ఇన్‌చార్జి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌మార్ గౌడ్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపినం. ఈ విషయంలో పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇచ్చారు. సమస్యను పార్టీ పెద్దలు సెటిల్ చేస్తా మని చెప్పారు. ఇక ఈ విషయం వారే చూసుకుంటారని భరోసా ఉంది'అని పేర్కొన్నారు.

**నివురుగప్పిన నిప్పులా పరిస్థితి..**

వరంగల్‌లో మంత్రి పొంగులేటి దేవాదాయ శాఖకు సంబంధించిన కాంట్రాక్టు వ్యవహారాల్లో తలదూరుస్తున్నారనే ఆరోపణలతో మొదలైన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. మేడారం జాతర అభివృద్ధి పనుల విషయంలో దేవాదాయ శాఖ మంత్రి సురేఖ లేకుండానే సమావేశం జరగడం, ఆ తరువాత సురేఖ ఓఎస్‌డీ సుమంత్‌ను తొలగించడంతో వివాదం ముదిరింది. మేడారం అభివృద్ధి పనులను దేవా దాయ శాఖ నుంచి రోడ్లు, భవనాల శాఖకు బదలాయించడంతో మంత్రి సురేఖ ప్రమేయం లేకుండానే పనులు జరుగుతున్నాయి. పోలీసులతో వాగ్వాదానికి దిగిన మంత్రి కుమార్తె సుష్మిత.. సీఎం పలువురు మంత్రులపై నేరుగా విమర్శలు చేశారు. బీసీ నాయకురాలైన తన తల్లి పట్ల ఓ వర్గం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని చేసిన వ్యాఖ్యలు పార్టీలో దుమారం సృష్టించాయి.

# డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ ప్రయోజనాలు



కర్నూలు, ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికే గేమ్ చేంజర్లుగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ఈ 21వ శతాబ్దం ఆయనదేనన్నారు. గురువారం కర్నూలులో నిర్వహించిన సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్'సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జీఎసటీ సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు.. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా పాతికేళ్లుగా ప్రభుత్వాధినేతగా కొనసాగుతున్నందుకు మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తి అయిన ప్రధాని మోదీ విశిష్ట వ్యక్తి అని ప్రశంసించారు. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచానికి సూపర్ పవర్‌గా తయారవుతుందన్నారు. ఇంకా ఏమన్నారంటే.. దేశంలో 11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు.. 81 కోట్ల మందికి ఉచిత రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కిలోమీటర్ల మేర కొత్తహైవేలు, 86 విమానాశ్రయాలు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత మోదీదే. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ఆయనదే. ఇది ఆల్‌టైమ్ రికార్డు. 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. ఆయన సంకల్పంతోనే నాలుగో స్థానానికి వచ్చింది. 2028 నాటికి మూడో అతిపెద్ద, 2038 నాటికి రెండో అతి పెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది. ఆర్థికంగా మన బలమేంటో ఈ విజయాలు చెబితే.. సైనికంగా మన బలమేంటో ఆపరేషన్ సిందూర్ చాటింది. 'ఒకే దేశం–ఒకే పన్ను–ఒకే మార్కెట్' విధానంతో తెచ్చిన జీఎస్టీ 2.0లో 99 శాతం వస్తువులు సున్నా, 5 శాతం శ్లాబుల పరిధిలోనే ఉన్నాయి. జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గాయి. పేద, మధ్యతరగతి వర్గాలు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు.. అన్ని వర్గాలకూ లబ్ధి కలిగింది. ఈ సంస్కరణల వల్ల ఏటా ఒక్కో కుటుంబానికి రూ.15,000 ఆదా అవుతోంది. డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయి. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్‌గా పొదుపు జరిగింది. ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన 'గర్వ్ సే కహెూ.. యే స్వదేశీ హై' నినాదం బ్రహ్మాస్త్రంగా మారుతుంది. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్‌ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాం. విద్యుత్, రైల్వే, రోడ్డు, రక్షణ రంగాలకు చెందిన రూ.13,430 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

# బిసి బంద్ కు తెలంగాణ సగర సంఘం మద్దతు

**42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదు**

**తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శేఖర్ సగర**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజకీయ,విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, సగర సంఘం నాయకులు కేపీ వెంకటేష్ సగర, ఖాజా సగర, రాజు సగర, కృష్ణ సగర పాల్గొన్నారు.

# బంద్ ఫర్ జస్టిస్ ని జయప్రదం చేయండి

**జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించటానికి అక్టోబర్ 18 న బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ ని విజయవంతం చేయాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్ తెలిపారు వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ బలహీనవర్గాలకి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోగా స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడం ఉన్న రిజర్వేషన్లను కాపాడుకోలేకపోవటం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కటంలో అన్యాయం జరిగిందని అభిప్రాయపడినారు. స్థానిక సంస్థలలో గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే 2019లో 23 శాతానికి తగ్గినాయి కానీ రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినప్పటికీ చట్టాలను అడ్డంపెట్టి రిజర్వేషన్లకి అడ్డుపడటం అంటే సామాజిక న్యాయానికి సహజ న్యాయానికి అడ్డుపడటమే అని అభిప్రాయపడినారు 18న బంద్ ను విజయవంతం చేయాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# బీసీ రిజర్వేషన్లు తేల్చాకే ఎన్నికలకు వెళ్లాలి

**42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దాం**

**అఖిలపక్ష నాయకుల మద్దతుతో బీసీ బంద్**

**పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయండి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 16

తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కో కన్వీనర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ బీసీ యువజన సంఘం మునుగోడు నియోజవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 18 అక్టోబర్ 2025న జరగబోయే "తెలంగాణ బంద్" కు మద్దతుగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కళాశ్రీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, అలాగే పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.నాయకులు మాట్లాడుతూ బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం తక్షణం అమలు చేయాలి. బీసీలను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం. రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు.బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదు.అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ వైస్ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్,సర్పంచుల ఫోరం



రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలివేరి శ్రీను ,బీసీ విద్యార్థి విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బండి గారి శ్రీధర్, బీసీ సెల్ ఐటి కన్వీనర్ సూర్య అన్న బోయిన, క్లాత్ షోరూం అధ్యక్షులు శ్యామ్, మెకానిక్ సంఘం అధ్యక్షులు ఉడుగు నాగరాజు, బిసి యువజన నాయకులు ఉష్కాగుల నాగరాజుగౌడ్,రజక సంఘం అధ్యక్షులు యాదగిరి,స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొండూరు వెంకటేష్ ,సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివప్రసాద్,కుమ్మరి సంఘం కో కన్వీనర్ సైదులు బీసీ జోర్రిగల ఎల్లేష్,యాదవ సంఘం నాయకులు పాక చిరంజీవి,తెలంగాణ ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, పెద్ద గొని రమేష్ ,యాదవ సంఘం నాయకులు వెంకటేష్, రవి ,బి వన్ యాదవ్,గౌరీ శంకర్, గౌడ సంఘం నాయకులు కుమార్ ,కిరణ్ కుమార్,వనం రాజు,సుభాష్ ,మల్లేశం బాబు,రాజు,బొల్లోజు విష్ణు చారి,బీసీ సంఘాల నాయకులు,వ్యాపార వర్గాల ప్రతినిధులు,కుల సంఘాల నేతలు, రాజకీయ పార్టీ కార్యకర్తలు,యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్,విజిలెన్స్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు

కల్వకుర్తి, అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాచ్మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కరీం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందారు.ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములు అయ్యారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ"3,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లెల్ల దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవి గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు పులిజాల చంద్రకాంత్, దున్న సురేష్, ఎముక మహేష్, పెరుమళ్ళ శ్రీశైలం, పోతరపల్లి నవీన్, రాస్కె శివ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు కూల్ డ్రింక్స్ జంక్ ఫుడ్ కు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలి

**పౌష్టిక ఆహారంపై వ్యాసరచన**

మిర్యాలగూడ , అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) బాలికలు జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యం పరిరక్షించికోవాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం గాంధీ నగర్ సెక్టార్ పరిధిలోని జడ్పి గర్ల్స్ హై స్కూల్ లో గురువారం పోషణ మాసంలో భాగంగా పోషకాహారాంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ జంక్ ఫుడ్, కూల్ వల్ల అనేక అనర్ధాలున్నాయని వాటికి దూరంగా ఉండాలన్నారు.పౌష్టిక అనుబంధ ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రకృతి సిద్ధంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని సేంద్రీయ ఎరువులతో కూడిన పంటలు పండించుకొని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలనే విషయంపై అవగాహన కల్పించారు.చిరుదాన్యాలను పౌష్టికాహార వంటలను వారి ముందు ప్రదర్శించి పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించారు. ప్రస్తుత కాలంలో అధికంగా డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధులు పెరుగుతున్న కారణంగా సరైన పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సీజనల్ పండ్లు ఆకుకూరలు, చిరుధాన్యలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా పౌష్టికాహారంతో పాటు పిల్లలకు శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యమని



వివరించారు.అనంతరం పౌష్టిక విలువలున్న ఆహార వంటకాలను ప్రదర్శించి వివరించారు. అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్.విజయకుమారి విద్యార్థినులు తగు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పిల్లలకు పౌష్టికాహారంపైన వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బాలికలకు అందజేశారు. కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్, పాఠశాల టీచర్స్, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్పాల్గొన్నారు.



# 18 న జరిగే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి - అఖిలపక్ష పార్టీల జేఏసి పిలుపు

కల్వకుర్తి అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీసీ సంఘాల నేతలు,వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ శిబిరం వద్ద తెలంగాణ బంద్ పోస్టర్ ని విడుదల చేశారు.తెలంగాణలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది .అదేవిధంగా బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు ఐక్యంగా అందరిని కలుపుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేందర్, బహుజన మేధావి కానుగుల జంగయ్య, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,సిపిఐ, పరుష రాములు,ఎమ్మార్పీఎస్ వీరస్వామి,శేఖర్, ఊర్కొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎల్లయ్య గౌడ్ సార్, మొదలగు వారు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ బోర్డులపై వ్యాపార ప్రకటనలు తొలగించాలి

**లిమట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు**

మిర్యాలగూడ ,అక్టోబర్ 16:- (వార్త మిర్రర్) రాష్ట్రంలోని పోలీసు స్టేషన్ లపై ఉన్న డిజిటల్ బోర్డుల స్పాన్సర్ వ్యాపార సంస్థ, ఆసుపత్రుల పేర్లు తొలగింపుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు కోరారు. గురువారం ఆలగడపలో విలేఖరులతో మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాలుగా డిజిటల్ బోర్డుల విధానం వచ్చిన తర్వాత ఆనాటి ఆంధ్రప్రదేశ్ లోను దేశ వ్యాప్తంగాను పోలీస్ స్టేషన్ల బోర్డుల మీద వ్యాపార ప్రకటనలు రావడం మొదలయిందన్నారు. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల పేర్లు అన్ని నలుపు తెలుపుల్లో ఉంటాయన్నారు. ఒక్కసారి రాయిస్తే పది 20 ఏండ్లు ఉ%శీ%టాయన్నారు. డిజిటల్ విధానం వచ్చిన తర్వాత ఇంకా తేలిక అయ్యిందన్నారు. 4, 5, వేలరూపాయలకు మంచి బోర్డు రాయించు కోవచ్చ న్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎక్కువ ప్రజలు సందర్శిం చేది స్టేషన్ లేనని, అందేకేనేమో వ్యాపార వర్గాల వాళ్ళు మీ శాఖ బోర్డులను వ్యాపార ప్రకటనలుగా మార్చుకున్నారు. పంజాబులో ఠాణాపై పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడి చేసినప్పుడు కూడా ఆ ఠాణా బోర్డు పైవున్న ప్రకటననే దేశ వ్యాప్తంగా ప్రాచుర్య%శీ% పొందిందన్నారు.సీమాంధ్ర పాలనలో ఒక తెలంగాణ రైతు తనను ఆంధ్ర పాల పరిశ్రమ వాళ్ళు మోసం చేసారని పోలీసులు తనకు న్యాయం చేయడం లేదని నా దగ్గరికి వచ్చాడన్నారు. ఆ ఠాణాకు వెళ్లి వాళ్ళతో మాట్లాడాక వాళ్లదే న్యాయం ఉందని మా రైతుదే తప్పని తేలింది. కాని ఆ ఠాణా మీద వున్న ఆ పాల పరిశ్రమ ప్రకటన వలన అందరూ అపోహ పడ్డారు. నిజానికి అలా ప్రకటనలు ఉన్నప్పుడు వాళ్ళకే పోలీసులు అనుకూలంగా ఉంటారని అనుకోవడంలో తప్పు లేదు. జరిగేదే అది జరుగుతున్నదే అది అన్నారు.నేను చాలా సార్లు పిర్యాదు చేశా, కాని ఆనాటి సమైక్య వాద పాలకులు గాని, ఈనాటి తెలంగాణ పాలకులు గాని పట్టించుకోలేదు. రాష్ట్రంలోని అన్ని ఠాణాలపై వున్న స్టేషన్ ను సూచించే బోర్డులపై ప్రచారం కోసమున్న వ్యాపార సంస్థల, ఆసుపత్రుల పేర్లను తొలిగించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఠాణాల బోర్డులు రెండు రంగుల్లో ప్రత్యేక ఫాంట్ తొ రాయించాలని కోరారు.చాలా ప్రభుత్వ శాఖలకు ఆదాయాలు ఉండవు. అయినా వాళ్ళు ప్రకటనల జోలికి పోలేదన్నారు.సీమాంధ్ర పాలనలో ఒక వైద్యశాల ఆంధ్ర యజమాని రాజధానిలో ఠాణాకు సహాయం చేసి వాళ్ళ ఆసుపత్రి కేసులు మాఫీ



చేయించుకున్న ఉదంతాలు అనేకం వున్నాయి.దయచేసి వెంటనే మార్పుకు మీరు శ్రీకారం చుట్టి దేశంలోని మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శగా ఉండాలని కోరారు.



# 18న బీసీ బంద్ కు మాదిగ హక్కుల దండోరా మద్దతు

మిర్యాలగూడ ,అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) హైదరాబాద్ దండోరా ఆఫీసు లో జరిగిన సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ ఈ నెల 18న తలపెట్టిన బందు కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతు తెలియజేస్తు రాష్ట్ర కమిటీ నిర్ణయం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు మొండికత్తి లింగన్న మాదిగ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో 42% బిసి రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అమలుపరచాలని అన్ని బలహీనవర్గ సంఘాలన్నీ ఏకమై రేపు చేయబోతున్న బంధు పిలుపులో మాదిగ మాదిగ ఉపకులాలు పాల్గొని అట్టి బందుకు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి బందులో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు న్యాయమైన రిజర్వేషన్ల కోసం బీసీలు ఏ పోరాటం చేసిన అందులో మాదిగల పాత్ర తప్పకుండా ఉంటుందని ప్రతి నాయకుడు మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో బీసీ సంఘాలుగా తలపెట్టే ప్రతి కార్యక్రమంలో మాదిగ ఉపకులాల పక్షాన మాదిగ దండోరా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు లద్ద నర్సిములు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంకటి, సామేలు కందుకూరి రాజు, కుషన్ పెల్లి రవి పాల్గొన్నారు.

# బీసీ బంద్ కు సిపిఐ మద్దతు

మిర్యాలగూడ అక్టోబర్ 16:- (వార్త మిర్రర్) బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోరుతూ నిర్వహించే బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దదింపాలన్నారు.బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రిజర్వేషన్ల హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న బీసీ బందును జయప్రదం చేయాలన్నారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునరాలోచించి 65 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ముందుకు రావాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయీద్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, గోగుల యాదగిరి, మహిళా సమాఖ్య నాయకులు నియోజకవర్గ




కార్యదర్శి ఎర్రబోతు పద్మ, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంత, మధ్యాహ్న భోజనం జిల్లా నాయకురాలు. బంటు రాజేశ్వరి మహిళా సమాఖ్య టౌన్ కార్యదర్శి ఎస్కే షమీం, జి రమేష్, భాస్కర్, పరమేష్, రాములు పాల్గొన్నారు

# ప్రజాబలం ఉన్న వారికి పదవులు అన్ని వర్గాలకు జిల్లా కమిటీలో సముచిత స్థానం

### ఏఐసీసీ కార్యదర్శి, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతి

మిర్యాలగూడ, అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) ప్రజాబలమున్న వారికే డిసిసి అధ్యక్ష పదవి లభిస్తుందని జిల్లా కమిటీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తారని ఏఐసీసీ కార్యదర్శి, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి మహంతి మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అందరి ఏకాభిప్రాయంతో పదవులు కల్పిస్తామన్నారు. కమిటీలలో ప్యారాచూట్ లకు అవకాశం లేదని స్పష్టం చేశారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు 50 వేల మెజార్టీతో గెలవగా ఎంపీ అభ్యర్థులు 3 నుంచి 5 లక్షల మెజార్టీతో గెలిచారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు కమిటీలలో అవకాశం ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్ష పదవికి నూతన అధ్యక్షుడిని ఎన్నిక కోసం నాయకుల అభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో




టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట్, టిపిసిసి సభ్యులు చిరుమరి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పి.రామలింగ యాదవ్, మహబూబ్అలీ, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు. నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, ఎండి.సలీం,ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడిశేఖర్ రెడ్డి, బెజ్జం సాయి, ఆరిఫ్, జానీ, మోయిజ్, అబ్దుల్లా, ఎ.బక్కరెడ్డి,అజ్హరుద్దీన్, ఇమ్రాన్, మేడ సురేందర్రెడ్డి, మెరుగు శ్రీనివాస్, నాగునాయక్, జి.జానకిరామ్రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, బంటు శ్రీనివాస్, బంటు రమేష్, వెంకన్న, చాంద్ పాషా పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటకం సుస్థిర అభివృద్ధికి నూతన మార్గాలు అనే అంశంపై ఓయూలో సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 16... విశ్వవిద్యాలయంలో ప్రపంచ పర్యాటకం %-% సుస్థిర అభివృద్ధికి నూతన మార్గాలు అనే అంశంపై ఓయూలో మూడురోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ వాణిజ్య విభాగం నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై ప్రారంభించారు. గౌరవ అతిథులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ%ొ% తెలంగాణ మేధో సంపద నిర్మాణానికి వాణిజ్యశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం అందించిన కృషిని ప్రశంసించారు. సుస్థిర వృద్ధి కోసం పర్యాటకాన్ని సంస్కృతితో అనుసంధానం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్స హించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణ నూతన పర్యాటక విధానం ఈ రంగాన్ని పునరుత్తేజితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నుండి వచ్చే సలహాలు, సిఫార్సులను తీసుకుని%ొ% విధానాల మెరుగుదలకు ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు.మరో అతిథి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ%ొ% పర్యాటక అభివృద్ధిలో ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక ఆవిష్కరణలతో మేళవిం చాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నమైన ఆర్ట్స్ కాలేజ్ భవనం వంటి వారసత్వ చిహ్నాలను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ యొక్క సహజ సంపద %-% వృక్షజాలం, జంతుజాలం మరియు ప్రకృతి దృశ్యాలకు ఉన్న సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం వాటాను 15 శాతం నుండి 25 శాతం కి పెంచాలని సూచించారు.ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అధ్యక్షోపన్యాసం చేశారు. సమయానుకూలమైన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంశాన్ని ఎంచుకున్నందుకు వాణిజ్యశాస్త్ర విభాగాన్ని అభినందించారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పర్యాటక రంగాన్ని పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఆధునిక జీవితంలో ఒత్తిడిని సంతృప్తిగా మార్చడంలో పర్యాటక పాత్ర గొప్పదని అన్నారు. పర్యాటకం అన్ని రంగాలనూ కలుపుకొనిపోతుందని పేర్కొంటూ, పర్యాటక అనుభవాలను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, వంటి ఉద్భవిస్తున్న



సాంకేతికతలను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అలాగే, "బ్లెయిజర్" వ్యాపారం మరియు విశ్రాంతిని కలపడయి పర్యాటక పరిశ్రమలో ఒక నూతన ధోరణిగా ఉద్భవిస్తోందని ఆయన వివరించారు.ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి తన ప్రసంగంలో నైపుణ్యాధారిత విద్య యొక్క ప్రాముఖ్యతను, సుస్థిర జీవనోపాధిని ప్రోత్సహించడానికి పర్యాటక రంగం, దాని అనుబంధ రంగాలలో ఉపయోగించుకోని సామర్థ్యాన్ని వినియోగించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.పుదుచ్చేరి విశ్వవిద్యాలయం, పర్యాటక అధ్యయన విభాగం ప్రొఫెసర్ అండ్ డీన్ ప్రొఫెసర్ వై. వెంకట్ రావు కీలక ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ఒక విద్యాపరమైన చట్రాన్ని అందించి, భారతదేశం లో పర్యాటక భవిష్యత్తు గమనంపై అంతర్దృష్టులను పంచుకున్నారు.తన స్వాగతోపన్యాసంలో, ప్రొఫెసర్ డి. చెన్నప్ప తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని వివరించి, మూడు రోజుల విద్యాపరమైన చర్చలకు నాంది పలికారు. ప్రొఫెసర్ ఐ. శేఖర్ తన ప్రసంగంలో సదస్సులోని అంశాలను వివరిస్తూ, యూసీసీ అండ్ బీఎం ఏళ్లుగా సాధించిన మైలురాళ్లు, విజయాలను పంచుకున్నారు. ప్రొఫెసర్ ఎం. గంగాధర్ వాణిజ్యశాస్త్ర విభాగం 1945లో ప్రారంభమైనప్పటి నుండి దాని పరిణామాన్ని, వాణిజ్యం మరియు వ్యాపార రంగాలలో జ్ఞానం వృద్ధికి, వ్యాప్తికి అది చేసిన గణనీయమైన కృషిని తెలియజేశారు.ఈ సదస్సు నిర్వహణ లో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సీనియర్ ప్రొఫెసర్, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ కీలక పాత్ర పోషించారు.

# అక్రమ నిర్మాణాన్ని తొలగింపు కోసం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ ::::::

నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని హజ్రత్ సయ్యద్ సులేమాన్ షావలి ఖాద్రి దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు గురువారం నాడు ఆర్డీవో కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం ముందల ధర్నా నిర్వహించారు. ఎస్బీఐ ఏటీఎం వెనుకల 405 సర్వే నెంబర్లో కట్టిన అక్రమ నిర్మాణం వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే...రెవిన్యూ మరియు వాక్ బోర్డు అధికారులు ఇటీవల వచ్చి జాయింట్ సర్వే నిర్వహించి అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని సర్వే నెంబర్ 405 దర్గా ఇనాం భూమిలో ఉన్నట్టు నిర్ధారించారు. రెవెన్యూ మరియు వాక్ బోర్డు సర్వే నివేదిక రాగానే అక్రమంగా నిర్మించిన కట్టడం వెంటనే తొలగిస్తానని మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ గారు గతంలో కలెక్టర్ గారికి ప్రజావాణిలో హామీ ఇచ్చినట్లు ముతవలిల కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ మాట మార్చి ఆర్డీవో గారు తొలగిస్తారని చెప్పడంతో... ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టక తప్పలేదని వారు పేర్కొన్నారు. ఈ అక్రమ కట్టాడాన్ని తొలగింపు మరియు మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ వారు ఇప్పటికే రెండుసార్లు కలెక్టరేట్లో ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.



తమ ఆందోళనపై అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని న్యాయం చేయాలని దర్గా ముతవలిల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

**విద్యార్థిని చితకబాదిన డిపిఆర్ పాఠశాల యజమాన్యం**

**పాఠశాల యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్వి**

దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్:::విద్యార్థిని చితకబాదిన దేవరకొండ డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సందర్భంగా డిపిఆర్ పాఠశాల ఎదుట బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని చితకబాదిన డిపిఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితకబాధం చాలా బాధాకారం అని ఆయన అన్నారు. తక్షణమే డి పి ఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన




నిర్వహిస్తాం అని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్,జగన్,రాఖీ,వెంకటేష్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బదిలీ

### ఆర్టీసీ డిపో మేనేజర్ సత్కరించిన యజమాన్యం సిబ్బంది కార్మికులు

దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్::దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బండ్లగూడ డిపోకు బదిలీ వెళ్తున్న సందర్భంగా గురువారం నాడు దేవరకొండ డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ రమేష్ బాబును డిపో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి, దసరా, పండుగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపోను వదిలి వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. మీ అందరి సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమద్, పాపరాజు, టి ఐ దీప్ లాల్ మరియు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ తో మహిళా మృతి

మిర్యాలగూడ అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో కరెంటు షాక్ తో మహిళ కూలీ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మండలంలో జరిగింది. ఉట్లపల్లి గ్రామానికి చెందిన శిరీషాల నరసమ్మ (58) కూలి పని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తుంది. బుధవారం కూలి పనికి వెళ్లిన ఆమె సాయంత్రం ఇంటికి తిరిగివచ్చింది. రాత్రి 9 గంటల సమయంలో ఉతికిన బట్టలు ఇంటి ఆవరణలో ఉన్న దండంపై ఆరేస్తుండగా కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గురువారం ఉదయం గ్రామంలోని తోటి మహిళా కూలీలు నరసమ్మకు కూలి పనికి తీసుకెళ్ళేందుకు ఇంటికి వెళ్లి పిలువగా ఎంతకు పలకకపోవడంతో అనుమానం వచ్చి లోపల వెళ్లి చూడగా దండెం వద్ద



విగతజీవిగా పడి ఉంది దీంతో చూసిన కూలీలు స్థానికులకు, చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. కాగా నరసమ్మ భర్త ఇటీవల కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడున్నారు. ఆమె ప్రస్తుతం ఒంటరిగానే ఉంటుంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# కిష్టంపేట లో రాష్ట్ర కమిటీ పర్యటన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

మాలజంగం కుల మహేశ్వరుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తాలుకా రాజేంధర్ ఆధ్వర్యంలో లో రాష్ట్ర కమిటీ సభ్యులు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో పర్యటించారు. ఈ సందర్భంగా తాలూకా రాజేందర్ మాట్లాడుతూ కుల మహేశ్వరుల ప్రధాన సమస్య మాల జంగం కులం ధృవీకరణ సర్టిఫికేట్ విషయంలో చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర కమిటీ ద్వారా తెలంగాణ ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి ఈ సమస్య కి పరిష్కారం అయ్యే విధంగా తన వంతు గా ప్రయత్నం చేస్తా అని హామి ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు కిష్టంపేట మాలజంగం కుల మహేశ్వరులు పాల్గొన్నారు.



# అనారోగ్యం తో మరణించిన ముత్యాల రాములు కుటుంబానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ముత్యాల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి కొత్తపేట గ్రామ యూత్ సభ్యులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి 24100 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం గా అందించడం జరిగింది.




# బీసీలకు 42 శాతం బీసీ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలి బీఆర్ఎస్వి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 16... పార్లమెంట్ లో బీసీ లకు 42 శాతం (రాజకీయ ఉద్యోగ విద్య) రంగాల్లో బీసీ బిల్లు తక్షణమే ప్రవేశపెట్టాలి 75 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు బీసీలకు రిజర్వేషన్ న్యాయబద్ధంగా కల్పించకుండా మోసం చేస్తా ఉన్నారు అని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా నిరసన తెలియజేసిన బీఆర్ఎస్వీ ఈ సందర్బంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమని తెలిసినప్పటికి పార్లమెంట్ లో ఆ పని జరిగేలా కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధి తో పని చేయట్లేదు! అనుసరించిన ప్రక్రియ అంతా అస్తవ్యస్తంగా వుంది! చెల్లని జీవో లతో డ్రామా నడిపించారు! నాలుగైదు రకాలుగా మాట్లాడి నానా గందరగోళం సృష్టించారు.రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్తున్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో లోఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిందంతా చేసాం, కోర్టులు కొట్టివేసాయి.. పార్టీ పరంగా ఇస్తామని ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది కేంద్రంపై యుద్ధం చేయడానికి కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు బీసీల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు రవి.నాగరాజు, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేంద్ర, నిఖిల్, శరత్ గౌడ్, ప్రసాద్, భాను, వెంకట్, ప్రణయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం!



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 : మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం కొత్తగూడ ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్నుమాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హాస్పిటల్ ప్రారంభించబడిందని సబితా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దరామయ్య. కందుకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుమన్నే జయేందర్ ముదిరాజ్ గంగపురం లక్ష్మీ నరసింహ రెడ్డి దేవర్శెట్టి చంద్రశేఖర్ సురసాన్ని రాజశేఖర్ రెడ్డి మేఘనాథ్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్ గుయ్యాని సామయ్య యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్ దీక్షిత్ రెడ్డి సామ మహేందర్ రెడ్డి మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ లిసామ ప్రకాష్ రెడ్డి పొట్టి ఆనంద్ లక్ష్మణ్ నాయక్ మాజీ సర్పంచులుకాసుల రామకృష్ణారెడ్డి. బ్రాహ్మణ పెల్లి జ్యోతి చంద్రశేఖర్. కాకి ఇందిరా దశరథ ముదిరాజ్ శ్రీహరి ముదిరాజ్. పరం జ్యోతి. దేరంగుల జంగయ్య.మాజీ ఎంపీటీసీలు కాకి రాములు ముదిరాజ్. గుండాల సురేష్. పాపగండ్ల వెంకటేష్. కుమ్మరి నరేష్. గోరింకల రామకృష్ణ. కాకి రవీందర్. నల్లి శ్రీధర్. జక్కుల నరసింహ పాల్గొన్నారు..

## మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ సంతాప సభలో పాల్గొన్న ఏ ఐ సి సి కార్యదర్శి , ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





మిర్యాలగూడ , అక్టోబర్ 16:-( వార్త మిర్రర్)) మిర్యాలగూడ పట్టణం ఎఆర్సి గార్డెన్స్ లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో కీ.శే మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ సంతాపసభ గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎఐసీసీ కార్యదర్శి బిశ్వరంజన్ మహంతి, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం గంధం రామకృష్ణ చేసిన కృషిని గురించి మాట్లాడుతూఆయన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి వారి కుట సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెంకట్, సభ్యులు చిరుమరి కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు పి.రామలింగ యాదవ్, మహబూబ్అలీ, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు. నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, ఎండి.సలీం,ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడిశేఖర్ రెడ్డి, బెజ్జం సాయి, ఆరిఫ్, జానీ, మోయిజ్, అబ్దుల్లా, ఎ.బక్కరెడ్డి,అజ్హరుద్దీన్, ఇమ్రాన్, మేడ సురేందర్రెడ్డి, మెరుగు శ్రీనివాస్, నాగునాయక్, జి.జానకిరామ్రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, బంటు శ్రీనివాస్, బంటు రమేష్, వెంకన్న, చాంద్ పాషా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా 45 ఏండ్లు పనిచేశాను, డిసిసి అధ్యక్షునిగా నియమించాలని వినతిపత్రం

మిర్యాలగూడ, అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) 45 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా తనకు నియమించాలని కోరుతూ మిర్యాలగూడలో ఏఐసీసీ కార్యదర్శి, డిసిసి ఎన్నికల ఇంచార్జ్ బిస్వరంజన్ మహంతికి దరఖాస్తు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సమక్షంలో అందజేశారు. ఏపీసీసీ, టిపిసిసి సభ్యులుగా పని చేశారు.1999-2014 సంవత్సరం లో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాదాపు పేరు ఖరారై త్రుటిలో తప్పిందన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అమలు, కార్యక్రమాల ఇన్చార్జిగా, పనిచేశారు.2008 నుండి 2009 వరకు ఆలిండియా హ్యాండీక్రాఫ్ట్ సభ్యులుగా పనిచేశారు. 2005 నుంచి 2010 వరకు మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్ గా చేశారు. దామరచర్ల మండలం, కొండ్రపోల్ పిఎసిఎస్ చైర్మన్ గా 1989-1990 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, 1984-89 వరకు నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా, 1986-1989 వరకు జోనల్ రైల్వే యూజర్స్ కన్సెటివ్ కమిటీ సభ్యుడుగా పనిచేశారు.1978 నుంచి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు నిర్వహిస్తూ ఉన్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ మారకుండా నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని నల్గొండ డిసిసి అధ్యక్షుడిగా తనకు నియమించాలని కోరారు.



# పబ్లిక్ టాయిలెట్స్‌కి వెళ్లినప్పుడు మీరూ ఈ తప్పులు చేస్తున్నారా?

రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కునే అలవాటు మిమ్మల్ని అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా.. చేతులు కడుక్కునే అలవాటు మంచి పరిశుభ్రతను సూచిస్తుంది. ఇది అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ప్రతి 3 విరేచన వ్యాధుల రోగులు, ప్రతి 5 జలుబు లేదా ఫ్లూ రోగులు సూక్ష్మజీవులు,చేతులపై ఉన్న బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తాయి. అందువల్ల ఆరోగ్యం కోసం సబ్బుతో తరచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కోవడం వల్ల అతిసార వ్యాధులు 24 నుంచి 40%, పిల్లలలో జీర్ణశయాంతర వ్యాధులు 29 నుంచి 57%, జలుబు, ఫ్లూ వంటి వైరల్ వ్యాధులు 16 నుంచి 20% తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత వంట చేసే ముందు, తినడానికి ముందు, తుమ్మిన తర్వాత, దగ్గిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.చేతులు ఎందుకు కడుక్కోవాలంటే?మంచి ఆరోగ్యానికి చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. ఇది పరిశుభ్రతలో ఒక భాగం. చేతులు కడుక్కోకపోతే లేదా సరిగ్గా కడుక్కోకపోతే వైరస్లు, బ్యాక్టీరియా చేతుల ద్వారా మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. దీని కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. అదే సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. కేవలం చేతులు కడుక్కుంటే సరిపోదు.. చేతులను సరిగ్గా కడుక్కోవడం కూడా చాలా ముఖ్యం. సబ్బు, నీటితో మీ చేతులను కడిగిన తర్వాత శుభ్రమైన గుడ్డతో చేతులను తుడవాలి. ఇలా చేయడం ద్వారా చేతుల నుంచి వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు. నోటిఫికేషన్‌పై వీడని సందిగ్ధత.. నవంబరులో ప్రకటన విడుదలయ్యేనా?చేతులు కడుక్కోవడానికి పద్ధతి ఇదే..ముందుగా మీ చేతులను నీటితో తడుపుకోవాలి.దీని తరువాత మీ అరచేతుల్లోకి సబ్బును తీసుకోవాలి.సబ్బు నురుగుతో మీ చేతులను బాగా రుద్దాలి.అరచేతులతో పాటు, వేళ్ల మధ్య ఉన్న ప్రాంతాలను కూడా పూర్తిగా శుభ్రం చేసుకోవాలి.ఆ తర్వాత చేతులను శు భ్రమైన నీటితో కడగాలి.దీని తరువాత చేతులను శుభ్రమైన టవల్ లేదా టిష్యూ పేపర్‌తో ఆరబెట్టుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కునేటప్పుడు కనీసం 40 నుంచి 60 సెకన్ల పాటు సబ్బుతో చేతులను రుద్దడం అవసరం. అదేవిధంగా కనీసం 20 నుండి 30 సెకన్ల పాటు శానిటైజర్‌తో చేతులను రుద్దాలి. గమనిక: ఇందులో అందించిన విషయాలు సాధారణ సమాచారం కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. పూర్తి సమాచారం కోసం నిపుణులను సంప్రదించండి.పబ్లిక్ టాయిలెట్స్‌కి వెళ్లినప్పుడు మీరూ ఈ తప్పులు చేస్తున్నారా?రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కునే అలవాటు మిమ్మల్ని అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా..చేతులు కడుక్కునే అలవాటు మంచి పరిశు భ్రతను సూచిస్తుంది. ఇది అనేక అంటు వ్యాధుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, వ్యాధులను నివారించడానికి సులభమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం తరచుగా చేతులు కడుక్కోవడం. ప్రతిరోజూ చేతులు కడుక్కోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశించకుండా నిరోధించవచ్చు. దీని ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్లు, జ్వరం మొదలైన ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ప్రతి 3 విరేచన వ్యాధుల రోగులు, ప్రతి 5 జలుబు లేదా ఫ్లూ రోగులు సూక్ష్మజీవులు,చేతులపై ఉన్న బ్యాక్టీరియా కారణంగా వ్యాపిస్తాయి. అందువల్ల ఆరోగ్యం కోసం సబ్బుతో తరచుగా చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. రోజు మొత్తంలో పలు మార్లు చేతులు కడుక్కోవడం వల్ల అతిసార వ్యాధులు 24 నుంచి 40%, పిల్లలలో



జీర్ణశయాంతర వ్యాధులు 29 నుంచి 57%, జలుబు, ఫ్లూ వంటి వైరల్ వ్యాధులు 16 నుంచి 20% తగ్గుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందుకే టాయిలెట్ ఉపయోగించిన తర్వాత వంట చేసే ముందు, తినడానికి ముందు, తుమ్మిన తర్వాత, దగ్గిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం.చేతులు ఎందుకు కడుక్కోవాలంటే?మంచి ఆరోగ్యానికి చేతులు కడుక్కోవడం చాలా ముఖ్యం. ఇది పరిశుభ్రతలో ఒక భాగం. చేతులు కడుక్కోకపోతే లేదా సరిగ్గా కడుక్కోకపోతే వైరస్లు, బ్యాక్టీరియా చేతుల ద్వారా మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. దీని కారణంగా మనం అనారోగ్యానికి గురవుతాం. అదే సబ్బుతో చేతులు కడుక్కోవడం వల్ల అనేక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. కేవలం చేతులు కడుక్కుంటే సరిపోదు.. చేతులను సరిగ్గా కడుక్కోవడం కూడా చాలా ముఖ్యం. సబ్బు, నీటితో మీ చేతులను కడిగిన తర్వాత శుభ్రమైన గుడ్డతో చేతులను తుడవాలి. ఇలా చేయడం ద్వారా చేతుల నుంచి వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు. నోటిఫికేషన్‌పై వీడని సందిగ్ధత.. నవంబరులో ప్రకటన విడుదలయ్యేనా?చేతులు కడుక్కోవడానికి పద్ధతి ఇదే..ముందుగా మీ చేతులను నీటితో తడుపుకోవాలి.దీని తరువాత మీ అరచేతుల్లోకి సబ్బును తీసుకోవాలి.సబ్బు నురుగుతో మీ చేతులను బాగా రుద్దాలి.అరచేతులతో పాటు, వేళ్ల మధ్య ఉన్న ప్రాంతాలను కూడా పూర్తిగా శుభ్రం చేసుకోవాలి.ఆ తర్వాత చేతులను శు భ్రమైన నీటితో కడగాలి.దీని తరువాత చేతులను శుభ్రమైన టవల్ లేదా టిష్యూ పేపర్‌తో ఆరబెట్టుకోవాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం సబ్బుతో చేతులు కడుక్కునేటప్పుడు కనీసం 40 నుంచి 60 సెకన్ల పాటు సబ్బుతో చేతులను రుద్దడం అవసరం.



# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 : మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలోని మండల మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే డిజిటల్ క్లాస్‌రూమ్‌లను పరిశీలించి, బోధనా విధానాన్ని సమీక్షించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆనాడు కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి వలననే ఈ పాఠశాలలు నేడు మంచి స్థాయిలో నిలిచాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను పూర్తిగా విస్మరించింది. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది,అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనం ప్రాణాలు కాపాడే శక్తి డాక్టర్లకే ఉంది: కె ఎల్ ఆర్ సంపదే ముఖ్యం కాదు- సేవ భావంతో పని చేయాలి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 : వైద్యోనారాయణో హరి అన్నారు పెద్దలు.. చనిపోయే వ్యక్తికి ప్రాణం పోసేది ఒక్క డాక్టర్లు మాత్రమేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం కందుకూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెవన్ స్టార్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో కొన్ని విభాగాలను కేఎల్ఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... దేవుడితో సమానంగా వైద్యులను ప్రజలు చూస్తారని గుర్తు చేశారు. అందువల్ల డబ్బులు, సంపాదనే ముఖ్యం కాకుండా సామాజిక ధృక్పథం, సేవాభావంతో పేదలకు వైద్యం అందించాలని యాజమాన్యాన్ని కోరారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు పోటీతత్వంతో పని చేసి రోగులకు మంచి వైద్యం, చికిత్సలు అందించాలని లక్ష్మారెడ్డి సూచించారు.తల్లిదండ్రులు జన్మనిస్తే... అనారోగ్యం నుంచి విముక్తి కల్పించి వైద్యులు పునర్జన్మ ఇస్తారని కిచ్చెన్నగారు కొనియాడారు.ప్రతీ వ్యక్తికి వైద్యం అందుబాటులో ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.అనంతరం మన్సాన్ పల్లిలో ఇట్టమోని రాజు యాదవ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నాయకులు సహా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డిపోలో సి పి ఆర్ పై అవగాహన కల్పించిన 108 వైద్య సిబ్బంది

మిర్యాలగూడ , అక్టోబర్ 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో గురువారం జి వి కె, ఎంఆర్ఐ 108 ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించారు. స్పృహ కోల్పోయిన వ్యక్తికి ఏ విధంగా సిపిఆర్ చెయ్యాలనేది ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రజలకు 108 సిబ్బంది ఈఎంటి వెలిజాల సైదులు, పైలట్ పగిళ్ల జానకి రాములు ఆధ్వర్యంలో సిపిఆర్ చేసి చూపి అవగాహన కల్పించారు. అందులో భాగంగానే 108 జిల్లా మేనేజర్ షేక్ సలీం, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మధు, డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పగలు రేయి 24 గంటలు 108 సిబ్బంది సేవలు వినియోగించు కోవాలన్నారు.

## దీపావళికి మీ ఇంటికి బంగారం, వెండి వచ్చేస్తాయి..! జస్ట్ ఫోన్‌లో ఆర్డర్ చేస్తే చాలు 10 నిమిషాల్లో..

దీపావళి, ధన్‌తేరస్ సందర్భంగా స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 10-15 నిమిషాల్లో బంగారం, వెండిని ఇంటి వద్దకే డెలివరీ చేయనుంది. కళ్యాణ్ జ్యువెలర్స్, మలబార్ గోల్డ్ వంటి భాగస్వాములతో కలిసి 1 గ్రాము బంగారం నుండి 1 కిలో వెండి వరకు ఆర్డర్ చేయవచ్చు. దీపావళి రోజున 10-15 నిమిషాల్లో స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 1 గ్రాము బంగారం నుండి 1 కిలో వెండిని మీ ఇంటి వద్దకే డెలివరీ చేయనుంది. ప్రపంచంలోని నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన ఇండియాలో వాణిజ్యం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో చెప్పడానికి ఈ చర్య నిదర్శంగా నిలుస్తుంది. ఫోన్లో ఆర్డర్ చేస్తే చాలు పది నిమిషాల్లో స్వచ్ఛమైన బంగారం మన ఇంటికే వచ్చేస్తుంది. స్విగ్గీ లిమిటెడ్ క్విక్-కామర్స్ యూనిట్, కళ్యాణ్ జ్యువెలర్స్ లిమిటెడ్, మలబార్ గోల్డ్, 'మియా బై తనిష్క్' వంటి సంస్థలతో టై అప్ అయి పవిత్రమైన రోజున బంగారు నాణేలు, వెండి నాణేలు, బార్లను ఇంటికే డెలవరీ చేస్తోంది. వినియోగదారులు 1 గ్రాము నుండి 10 గ్రాముల వరకు బరువున్న బంగారాన్ని, అలాగే 1 కిలో వెండి బిస్కెట్‌ను ఆర్డర్ చేయవచ్చు. అన్ని బంగారు నాణేలు 999 హాల్‌మార్క్‌ను కలిగి ఉంటాయి. ఎటువంటి తయారీ ఛార్జీలు ఉండవు, అయితే వెండి నాణేలు స్వచ్ఛతతో ధృవీకరించబడతాయి. ధన్‌తేరాస్‌లో 1 గ్రాము లేదా అంతకంటే ఎక్కువ బంగారు నాణేలను కొనుగోలు చేసే మొదటి 10,000 మంది కస్టమర్లకు రూ.100 తగ్గింపు లభిస్తుంది. బంగారం, వెండి డెలివరీ అహ్మదాబాద్, బెంగళూరు, ఢిల్లీ హైదరాబాద్, ముంబైలతో సహా కీలకమైన మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం చేశారు.